ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

● హాజరైన ఎమ్మెల్యే మందుల సామేల్

వేంకటేశ్వరస్వామి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

మోత్కూరు, జూన్ 23 : మున్సిపాలిటీ కేంద్రంలోని వేంకటేశ్వర కాలనీలో గల వేంకటేశ్వరస్వామి ఆలయంలో కొలువైన పద్మావతి, గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ప్రధానార్చకులు కారంపూడి నరసింహాచార్యులు, అరుణ్‌కుమార్ చార్యులు నేతృత్వంలో స్వామివారి కల్యాణాన్ని కనుల పండువగా జరిపించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరు కాగా.. ఆధ్యాత్మికవేత్త యానగంది గౌరయాచార్యులు ప్రవచనాలు వినిపించారు. కల్యాణంలో తుంగుతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొన్నారు. ఆలయం నుంచి మెయిన్ రోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఆలయం అభివృద్ధికి తోడ్పాటునందిస్తానన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, జడ్పీటీసీ గోరుపల్లి శారదాసంతోష్‌రెడ్డి, రెడ్ క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ చైర్మన్ ముప్ప వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, గుండా మల్లేశం, ప్రధాన కార్యదర్శి సోమ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వర్షపు నీటిని తొలగించాలని నిరసన

వర్షపు నీటిలో నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న వార్డు ప్రజలు

భూదాన్ పోచంపల్లి, జూన్ 23 : పట్టణంలోని 13వ వార్డులో భక్తాంజనేయస్వామి దేవాలయం సమీపంలో నిలిచిన వర్షపు నీటిని తొలగించాలని వార్డు ప్రజలు ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యూత్ నాయకుడు చింతకింది కిరణ్ మాట్లాడుతూ 13వ వార్డులో సీసీ రోడ్డుపై వర్షపు నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి ఆదివారం ఈ వార్డులో కూరగాయల సంత జరుగుతుందని తెలిపారు. సీసీ రోడ్డు ఎత్తుగా ఉండటం, పైనుంచి వచ్చే నీరు పల్లపుగా ఉన్న చోట నిలిచి రాకపోకలకు ఇబ్బందులు అవుతున్నాయని పేర్కొన్నారు. మున్సిపల్ సిబ్బంది వెంటనే వర్షపు నీటిని తొలగించాలని డిమాండ్ చేశారు. లేకుంటే మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పగిడిమర్రి రాజు, చిట్టిమల్ల ఐలయ్య, సీత దయాకర్, సుంకి హరి, గర్దాసు నరేశ్, వ్యాపారులు పాల్గొన్నారు.

వానలు పడాలని పూజలు

రామన్నపేట : ఉత్తటూరు గ్రామంలో బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న మహిళలు

రామన్నపేట, జూన్ 23 : వానలు సమృద్ధిగా కురువాలని మండలంలోని ఉత్తటూరు గ్రామంలో ఆదివారం మహిళలు బొడ్రాయికి జలాభిషేకం చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు కోళ్ల స్వామి, జెట్టి బాలమల్లయ్య మాట్లాడుతూ రైతులు దుక్కులు దున్ని వర్షం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోతుల మత్స్యగిరి, చెరుకు సైదులు, జంగిలి నర్సింహ పాల్గొన్నారు.

పోచంపల్లి కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్‌గా రమేశ్

పోచంపల్లి బ్యాంకులో ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన పాలకవర్గ సభ్యులు

భూదాన్ పోచంపల్లి, జూన్ 23 : పట్టణంలోని పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నూతన పాలకవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఉదయం 9:30 గంటలకు బ్యాంకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం ఎన్నికల అధికారి గోలి శ్రీనివాస్ నామినేషన్లు స్వీకరించారు. చైర్మన్ పదవికి తడక రమేశ్, వైస్ చైర్మన్ స్థానానికి భారత రాజేంద్రప్రసాద్ నామినేషన్లు దాఖలు చేశారు. కొంతసేపు వేచి చూసిన అధికారులు.. ఎవరూ నామినేషన్లు వేయకపోవడంతో రమేశ్, రాజేంద్రప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం చైర్మన్, వైఎస్ చైర్మన్‌తోపాటు డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని పలువురు సన్మానించారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ సీత శ్రీనివాస్, డైరెక్టర్లు కర్నాటి వెంకటబాలసుబ్రమణ్యం, ఏలె హరి శంకర్, సురపల్లి రమేశ్, రాపోలు వేణు, కొండమడుగు ఎల్లస్వామి, గుండు కావ్య, కర్నాటి భార్గవి, మాజీ ఎంపీపీ బడుగు దానయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, నాయకులు పాల్గొన్నారు.

శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీకి నివాళి

చౌటుప్పల్ : శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

భూదాన్ పోచంపల్లి, జూన్ 23 : జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బైరు వెంకటేశ్‌గౌడ్, నాయకులు మేకల చొక్కారెడ్డి, నవీన్, సుదర్శన్, చంద్రకాంత్, సాగర్, జంగయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణంలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించి.. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు ఎన్నం శివకుమార్, శంకర్, గోవర్ధన్‌రెడ్డి, మల్లేశ్, సురేందర్‌రెడ్డి, భిక్షమాచారి, వెంకటేశం, చిరంజీవి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బీమరి రాజు, నాయకులు బండి ఎల్లగౌడ్, రాజు, గణేశ్, బాలరాజు, మహేశ్, మధుగౌడ్, శివ, మోహన్, గణేశ్, నర్సింహ, భూపాల్ పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : మండలంలోని రామచంద్రాపురంలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి బీజేపీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు చిర్క సురేశ్‌రెడ్డి, నాయకులు నాగు వినోద్‌కుమార్, సిద్దుగౌడ్, శివగౌడ్, ఉదయ్, అనిల్ పాల్గొన్నారు.

యాదగిరి క్షేత్రం భక్తజన సంద్రం

● వైభవోపేతంగా స్వామి, అమ్మవార్ల నిత్యారాధనలు

ఆలయ క్యూ లైన్‌లో భక్తుల రద్దీ

యాదగిరిగుట్ట, జూన్ 23 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. ఆదివారం సెలవు కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. మాడవీధులు, క్యూలైన్లు, క్యూ కాంప్లెక్స్, ప్రసాద విక్రయశాల, లక్ష్మీ పుష్కరిణి, కల్యాణకట్ట, సత్యనారాయణ వ్రత మండపాలు భక్తులతో కిటకిటలాడాయి. కొండ కింద పార్కింగ్ వాహనాలతో నిండిపోయింది. స్వామివారి ధర్మదర్శనానికి 3 గంటలు, ప్రత్యేక దర్శనానికి 2గంటల సమయం పట్టిందని భక్తులు వెల్లడించారు.

స్వామి, అమ్మవార్లకు నిత్యారాధనలు శాస్త్రోక్తంగా సాగాయి. తెల్లవారు జామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో స్వయంభూ నారసింహస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయ ముఖ మండపంలో స్వామివారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా భక్తులతో సువర్ణ పుష్పార్చన జరిపించారు. బంగారు పుష్పాలతో దేవేరులకు అర్చన చేశారు. ప్రధానాలయం వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపిన అర్చకులు ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి కల్యాణోత్సవ సేవను జరిపారు. అనంతరం కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణ తంతు చేపట్టారు. లక్ష్మీసమేతుడైన నారసింహుడిని ఆరాధిస్తూ సుమారు గంటన్నరకు పైగా నిత్య తిరు కల్యాణ తంతు జరిపారు. సాయంత్రం స్వామివారికి తిరువీధి సేవ, దర్బార్ సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. రాత్రి ప్రధానాలయ ముఖ మండపంలో ప్రతిష్ఠామూర్తులకు తిరువారాధన, సహస్రనామార్చన జరిగాయి. అనంతరం శయనోత్సవం నిర్వహించి ద్వారబంధనం గావించారు. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా సాగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. సుమారు 48వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ.64,43,032 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

అత్యుత్తమ ఫలితాల్లో అగ్రగామి ఎస్ఆర్ కాలేజీ

మంతపురిలో ఎన్ఎస్ఎస్ శిబిరంలో పాల్గొన్న ఎస్ఆర్ కళాశాల విద్యార్థులు (ఫైల్)

ఆలేరు రూరల్, జూన్ 23 : మండల కేంద్రంలోని ఎస్ఆర్ కాలేజీ అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ మండలంలో అగ్రగామి గా నిలుస్తున్నది. ఈ కళాశాలలో 2009 నుంచి ఇప్పటి వరకు 5,456 మం ది విద్యార్థులు విద్యను అభ్యసించగా.. 17మంది ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. వెయ్యికి పైగా ప్రభుత్వ, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు పొందారు. ఈ కాలేజీకి మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం 2013లో ఎన్ఎస్ఎస్ యూనిట్ గుర్తింపు ఇచ్చింది. కళాశాల పని తీరును పరిశీలించిన ఇంటర్మీడియట్ బోర్డు అధికారు లు ఒకేషనల్ కోర్సులకు అనుమతి ఇచ్చారు.

ఉచితంగా మందులు అందజేస్తున్న ఎంపీపీ మంగమ్మ, వైద్యులు

ఉచిత వైద్య శిబిరం

ఆత్మకూరు(ఎం), జూన్ 23 : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆదివారం బెస్ట్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. నరాల వ్యాధులు, షుగర్, బీపీ, థైరాయిడ్, కొలెస్ట్రాల్, కండరాల బలహీనత, తిమ్మిర్లకు సంబంధించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ నగేశ్, వైద్యులు సుగుణాకర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, శిబిరం నిర్వాహకులు వేముల చందు, మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

● సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

భువనగిరి కలెక్టరేట్, జూన్ 23 : అర్హులైన నిరుపేదలందరికీ 150 గజాలకు తగ్గకుండా ఇంటి స్థలం ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మండలంలోని హన్మాపురం గ్రామంలో నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని గ్రామస్తులతో కలిసి ఆదివారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, 350 మందికి ఇండ్లు మంజూరు చేసి కొత్త కాలనీ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని, రెవెన్యూ అధికారులను కోరారు. జిల్లా కేంద్రానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో సర్వే నెంబర్ 28లో 76 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదని, ఆక్రమణదారులు మట్టిని తవ్వి వ్యాపారం చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, నాయకులు నాగపురి యాదగిరి, మారగోని ప్రవీణ్, పైళ్ల రవీందర్‌రెడ్డి, సుధారాణి, లక్ష్మి, సుస్మిత, లక్ష్మయ్య, రమేశ్, పెంటయ్య, ఐలయ్య, శంకర్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

చేనేత సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

చేనేత కార్మికులతో మాట్లాడుతున్న బడుగు శంకరయ్య

భూదాన్ పోచంపల్లి, జూన్ 23 : చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారుడు బడుగు శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో చేనేత కార్మికుల గృహాలను ఆదివారం సందర్శించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత సంఘాల్లో కోట్లాది రూపాయల విలువగల వస్త్ర నిల్వలు పేరుకుపోయాయన్నారు. నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నేత కార్మికులకు యారన్ సబ్సిడీ, త్రిప్పు స్కీం, నేతన్నకు బీమా పథకాలు వర్తింపజేయాలని, హౌస్ కం వర్క్‌షెడ్‌ను మంజూరు చేయాలని, పట్టు నూలు, జరీ రంగుల ధరలను నియంత్రించాలని కోరారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా వధూవరులకు పట్టు దోతి, చీరెలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, హాస్టల్ విద్యార్థులకు చేనేత యూనిఫామ్ ఇవ్వాలని కోరారు. చేనేత సంఘాల్లో క్యాష్ క్రెడిట్‌ను పునరుద్ధరించాలని, కార్మికులకు పని కల్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. చేనేత సమస్యలపై జూలై 15న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సెమినార్‌కు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కోడె బాలనరసింహ, నాయకులు సిరిమల్లె వెంకటేశం, పొడుగు బాలరత్నం, చిట్టిపోలు నరసింహ, బోగ రమేశ్, ఈపూరి వెంకటేశం, బేతి కుమార్ పాల్గొన్నారు.

వర్తక సంఘం అధ్యక్షుడిగా వెంకటేశ్వరాచారి

కన్నెకంటి వెంకటేశ్వరచారి

రామన్నపేట, జూన్ 23 : వర్తక సంఘం అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన కన్నెకంటి వెంకటేశ్వరాచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన వర్తక సంఘం సమావేశంలో కొత్త కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎంఏ వాహెద్, ఉపాధ్యక్షులుగా వనం భిక్షం, తమ్మిశెట్టి సందీప్, కోశాధికారిగా కల్లూరి నరేశ్ ఎన్నికయ్యారు. సంఘం బలోపేతానికి, వర్తక వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అధ్యక్షుడు వెంకటేశ్వరాచారి అన్నారు.

చెట్టు పైనుంచి పడి వ్యక్తి మృతి

రామన్నపేట (వలిగొండ), జూన్ 23 : మండలంలోని ఎదుళ్లగూడెం గ్రామంలో చెట్టు పైనుంచి పడి ఓ వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎదుళ్లగూడెం గ్రామానికి చెందిన కొలను మోహన్‌రెడ్డి (42) టేకులసోమారం గ్రామ రెవెన్యూ పరిధిలోని తాడిసి సురేందర్‌రెడ్డికి చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం అల్లనేరేడు పండ్ల కోసం చెట్టు ఎక్కాడు. పండ్లు తెంపుతుండగా చెట్టు కొమ్మ విరిగి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహానికి పంచనామా నిర్వహించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రామన్నపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్‌లాల్ తెలిపారు.

లారీ ఢీకొని యువకుడు దుర్మరణం

బీబీనగర్, జూన్ 23 : లారీ ఢీకొని యువకుడు దుర్మరణం చెందాడు. ఎస్ఐ ఎన్.రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన జిల్కపల్లి ప్రవీణ్ (27) బీబీనగర్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కాగా, ఆదివారం ఉదయం బీబీనగర్ నుంచి లక్ష్మీదేవిగూడెం గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గ్రామ శివారులో వెనుక నుంచి వచ్చిన లారీ ట్యాంకర్ ఢీకొట్టింది. దీంతో ప్రవీణ్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి మృతి

భువనగిరి కలెక్టరేట్, జూన్ 23 : పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ పది రోజులకు మృతిచెందాడు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పచ్చర్లబోడుతండా గ్రామానికి చెందిన బానోతు శివకుమార్(24) కుటుంబ కలహాలతో ఈ నెల 11న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం తన తల్లికి ఫోన్ చేసి చెప్పడంతో వెంటనే 108 అంబులెన్స్‌లో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం గాంధీ దవాఖానకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమించి శనివారం రాత్రి మృతిచెందాడు. మృతుడి తండ్రి ధర్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూ రల్ ఎస్ఐ వి.సంతోష్‌కుమార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఏడుగురికి గాయాలు

భువనగిరి కలెక్టరేట్, జూన్ 23 : పట్టణంలోని రాయగిరిలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆలేరు పట్టణానికి చెందిన వెంకటేశ్ తన కుటుంబ సభ్యులు లీలావతి, నాగలక్ష్మి, హన్సిక, ధనుష్, వంశీతేజ్‌తో కలిసి కారులో హైదరాబాద్‌కు బయల్దేరారు. మార్గమధ్యలో రాయగిరి వద్ద వరంగల్‌కు చెందిన మారుతీ కారు హైదరాబాద్‌కు వెళ్తూ వెంకటేశ్ కారును ఓవర్‌టేక్ చేయబోయి ఢీకొట్టింది. దీంతో రెండు కార్లలోని వెంకటేశ్, లీలావతి, నాగలక్ష్మి, హన్సిక, ధనుష్, వంశీతేజ్, మారుతికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ వి.సంతోష్‌కుమార్ తెలిపారు.

వ్యవసాయ కూలీలతో ఎమ్మెల్యే సామేల్

అనాజీపురంలో వ్యవసాయ కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు, జూన్ 23 : మండలంలోని అనాజీపురంలో రోడ్డు వెంట వెళ్తున్న మహిళా కూలీలను ఎమ్మెల్యే మందుల సామేల్ కారు ఆపి పలుకరించారు. ఈ సందర్భంగా వారితో కాసేపు ముచ్చటించి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. వానకాలం సీజన్ ప్రారంభం కావడంతో పనులు ఎలా దొరుకుతున్నాయని అడిగారు. వానలు సరిగా లేవని, తాజాగా కురిసిన కొద్ది పాటి వానలకు పత్తి చేలల్లో కలుపు తీసేందుకు వచ్చినట్లు కూలీలు తెలిపారు. వానలు సకాలంలో కురువక పోవడంతో వరి నాట్లు వేయడం లేదన్నారు. తాను ఇదే ప్రాంతం బిడ్డనని, మీ ఆశీర్వాదం వల్లే ఎమ్మెల్యేగా గెలిచానని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం వారికి రూ.10 వేల సాయమందించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



ఎల్ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

రామన్నపేట (వలిగొండ), జూన్ 23 : మండలంలోని నాగారం గ్రామానికి చెందిన ఆలకుంట్ల గణేశ్ కుమార్తె వినీషా కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా.. వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 2.50లక్షల ఎల్ఓసీ మంజూరైంది. అరూరు గ్రామానికి చెందిన ఎండీ షబ్బీర్‌కు 2.50లక్షల చెక్కు మంజూరైంది. చెక్కు, ఎల్ఓసీని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో బాధితులకు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, నాయకులు ముత్యాలు, కరుణాకర్, కృష్ణయ్య, నాగేశ్వర్, యాదయ్య, సత్తయ్య, నర్సింహ, జగదీశ్వర్, స్వామి, మల్లేశం పాల్గొన్నారు.

లక్ష్మయ్యగౌడ్ మృతి బాధాకరం

● మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

పాముకుంటలో లక్ష్మయ్యగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సునీతామహేందర్‌రెడ్డి

రాజాపేట, జూన్ 23 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రంగ సాయిలు కుమారుడు లక్ష్మయ్యగౌడ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధాకరమని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని పాముకుంటలో లక్ష్మయ్యగౌడ్ చిత్రపటానికి ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా అనారోగ్యంతో ఎస్‌కే చాంద్‌పాషా మృతిచెందగా.. ఆయన కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొల్లపల్లి రాంరెడ్డి, మహిళా మండలాధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ ఎడ్ల నరేశ్‌రెడ్డి, నాయకులు సట్టు తిరుమలేశ్, సందిల భాస్కర్‌గౌడ్, రేగు సిద్ధులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్ పరామర్శ

మండలంలోని పాముకుంటకు చెందిన ఎస్‌కే చాంద్‌పాషా కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా రంగ లక్ష్మణ్‌గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు.

'ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి'

సమావేశంలో మాట్లాడుతున్న ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా

ఆలేరు రూరల్, జూన్ 23 : ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ ప్రభుత్వ పర్యాటక శాఖ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. ఆలేరులోని ప్రకాశ్ గార్డెన్‌లో ఆదివారం జరిగిన ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వెనుకబాటును ఎదుర్కొంటున్న ఆర్యవైశ్య కుటుంబాలకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వంటి సంస్థల సహకారం అందాలన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలం నుంచి ఇప్పటి వరకు దేశంలో సామాజిక సేవలు అందించడంలో ఆర్యవైశ్యులు మొదటి స్థానంలో ఉన్నారని తెలిపారు.

అనంతరం ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సరాబ్ సంతోష్, జిల్లా ప్రతినిధులు ప్రమాణ స్వీకారం చేశారు.

సారా తయారీ కేంద్రాలపై దాడులు

తనిఖీలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు

ఆలేరు రూరల్, జూన్ 23 : ఆలేరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల్లో సారా తయారీ కేంద్రాలపై ఆదివారం దాడులు నిర్వహించారు. ఆలేరు మండలం కందిగడ్డత